GHMC hmda TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

గురువారం 11-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

- మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

8లో

## పంచాయితీ ఎన్నికలకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

- 936 సిబ్బందితో మొదటి విడ త ఎన్నికలకు పోలీసు బందో బస్తు
- మొదటి విడతలో ఆరు మండ లాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అ మలు
- 38 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ల లో స్పెషల్ పార్టీ బలగాలు, 10 షాడో పోలింగ్ స్టేషన్ కమ్యూ నికేషన్ వ్యవస్థ
- ఇప్పటివరకు జిల్లాలో 599 వ్యక్తులు బైండోవర్ 20 ఆయుధాల సేఫ్ డిపాజిట్
- బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది
- పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్లస్టర్స్, రూట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో




2లో

# పల్లెల్లో ఎన్నికల జ్వరం

- పోలింగ్ ముందు ప్రచారం తీవ్రరూపం
- ఓటర్లను ఆకట్టుకునే ప్రలోభాల ధోరణి
- గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న పంపిణీలు
- ప్రతి ఓటు కోసం అభ్యర్థుల ముమ్మర ప్రయత్నాలు
- ఆన్‌లైన్‌లో డబ్బు పంపిణీ
- కుటుంబ ఓట్ల ఆధారంగా భారీ మొత్తాల ఆఫర్లు
- వలస ఓటర్లను రప్పించే ప్రణాళికలు
- గ్రామాల్లో ముందుగానే నిల్వ చేసిన మద్యం స్టాక్‌లు
- విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది

తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం ఎన్నికల వేడి తీవ్ర స్థాయికి చేరుకుంది. పోలింగ్‌కు ఇంకొన్ని గంటలే మిగిలి ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం కొత్త మలుపు తిరిగి, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు వేగంగా ముందుకెళ్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సాధారణంగా కనిపించే గుట్టుచప్పుడు కాకుండా జరిగే ప్రలోభాల ప్రక్రియ ఈసారి మరింత పతాక స్థాయికి పెరిగిపోయింది. ముఖ్యంగా సర్పంచ్ పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు వార్డు స్థాయిలో ప్రత్యేక బాధ్యులను నియమించి, ఓటర్లకు నేరుగా చేరుకునే వ్యూహాలను అమలు చేస్తున్నారు. డబ్బు, మద్యం వంటి ఆకర్షణలు గ్రామాల్లో మరింత కదలిక తెచ్చాయి. పోలీసుల తనిఖీలు ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల ఈ చర్యలు రహస్యంగా, ఎలాంటి ఆధారాలు లేకుండా జరుగుతున్నాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

# పల్లెల్లో ఎన్నికల జ్వరం



ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమవుతుండడంతో అభ్యర్థులు ఏ ఒక్క ఓటును కోల్పోకుండా మద్దతును సంపాదించడానికి భారీ ఖర్చులకు వెనుకాడటం లేదు. ముఖ్యంగా ఒక అభ్యర్థి ఎంత ఇస్తే, మరొకరు దానికంటే ఎక్కువ ఇవ్వడం ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకునే రాజకీయ చతురత మరింత తీవ్రరూపం సంతరించుకుంది. మహిళలు, యువత, వలస కార్మికులు, ప్రత్యేక సామాజిక వర్గాలు మొదలైన ప్రతి వర్గం ఓట్లను లక్ష్యంగా చేసుకుంటూ గుంపుల వారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొన్నిచోట్ల ఆన్‌లైన్ ద్వారా నేరుగా ఓటర్ల బ్యాంక్ ఖాతాలకు డబ్బు జమ చేయడం వంటి పద్ధతులు కూడా బయటపడుతున్నాయి. పోటీ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఓటుకు రూ.2 వేల నుండి రూ.2,500ల వరకు ఇవ్వడం, కుటుంబంలో ఓట్ల సంఖ్య ఆధారంగా రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు పంపిణీ చేయడం జరిగిపోతోంది. ఈ పరిస్థితుల వల్ల చాలా పల్లెల్లో మద్యం బాటిళ్లు, చికెన్ ప్యాకెట్లు ఇళ్ల వద్దకు చేరుకోవడంతో గ్రామాలు పూర్తిగా ఎన్నికల సందడిలో మునిగిపోయాయి. మొదటి దశ పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగియగానే అభ్యర్థులు తమ పూర్తి దృష్టిని పోల్ మేనేజ్‌మెంట్ మీద కేంద్రీకరించారు. నగరాలు, పట్టణాల్లో ఉండే సొంత గ్రామాల ఓటర్లను రప్పించేందుకు వాహన సదుపాయాలు, ప్రయాణ ఖర్చులు, అదనంగా ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి చర్యలు చేపడుతున్నారు. కొన్నిచోట్ల మంగళవారం రాత్రి నుంచే భారీగా డబ్బు పంపిణీ ప్రారంభం కావడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యంగా పెద్ద గ్రామపంచాయతీల్లో ప్రచారం ఖర్చులు, డబ్బు పంపిణీ మొత్తాలు కలిపి రూ.కోటి రూపాయలకు పైగా వెళ్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. భూవిలువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఎన్నికల నియమాల ప్రకారం.. ప్రచార ముగింపు తర్వాత మద్యం అమ్మకాలపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్‌షాపులు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి మూతపడగా, ఇది 15వ తేదీ వరకు కొనసాగనుంది. అయితే అభ్యర్థులు ముందుగానే భారీగా మద్యం స్టాక్‌ను కొనుగోలు చేసి గ్రామాల్లో గోప్యంగా నిల్వచేసి, ఇళ్లలోని మంది సంఖ్య ఆధారంగా హాఫ్ బాటిల్, ఫుల్ బాటిల్‌గా పంపిణీ చేస్తుండటం అధికారులు అరికట్టలేని అంశంగా మారింది. ఇక ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారీ ఏర్పాట్లు చేసింది. కమిషనర్ రాణి కుముదిని వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి తొలి దశలో 56 లక్షలకు పైగా ఓటర్లు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. సర్పంచ్ స్థానాల కోసం మొత్తం 13,127 మంది అభ్యర్థులు బరిలో నిలవడం ఈ ఎన్నికల హోరును మరింత పెంచింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో లక్ష మందికి పైగా సిబ్బందిని వినియోగించడం కూడా ఈసారి ప్రత్యేకత.దఓటర్ల సౌకర్యార్థం 18 రకాల గుర్తింపు కార్డులను పోలింగ్‌లో అనుమతించడం వల్ల ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎక్కడైనా చెలరేగే వివాదాలను నివారించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్‌లకు మేజిస్ట్రియల్ పవర్స్ కూడా ఇవ్వడం జరిగింది. మొత్తం మీద గ్రామీణ ప్రజాస్వామ్యం మరోసారి తన శక్తిని ప్రదర్శించడానికి సిద్ధమవుతుండగా, పల్లెల్లో ఎన్నికల హోరు, రాజకీయ కదలికలు మరింత వేగం పుంజుకున్నాయి. అయితే, ఈసారి జరిగే ఎన్నికల ప్రత్యేకత ఏమిటంటే.. ఎన్నో వార్డులు, గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9331 వార్డులు ఎలాంటి ఎన్నికల పోటీ లేకుండా ఏకగ్రీవంగా నిలవడం గ్రామ స్థాయి రాజకీయాల్లో శాంతియుత వాతావరణాన్ని సూచిస్తుంది. అలాగే 395 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం కావడం పెద్ద విషయం. ఇది గ్రామాల్లో సఖ్యత, అభిప్రాయ బేధాలు తగ్గడం, అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్న స్ఫూర్తి పెరుగుతుందనే భావనను కలిగి ఉంది. ఏకగ్రీవాల వల్ల ప్రభుత్వం ప్రకటించే ప్రోత్సాహకాలు, అభివృద్ధి నిధులు కూడా గ్రామాలకు లభిస్తాయి కనుక చాలా చోట్ల ప్రజలు పోటీపై ఆసక్తి చూపకుండా పరస్పర అంగీకారంతో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏకగ్రీవాల పక్కన, ఇంకా ఎన్నికలతో నిర్ణయించవలసిన 3836 గ్రామపంచాయతీల్లో ఇవాళ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోసం మొత్తం 27,960 వార్డుల్లో ప్రజలు తమ ఓటును వేయనున్నారు. ప్రతి వార్డు కూడా గ్రామ స్థాయి నిర్ణయాల్లో కీలకం. వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక నుంచి అమలు వరకు ముఖ్య పాత్ర పోషిస్తారు. అందువల్ల, ప్రతి ఓటు ఎంతో ప్రాముఖ్యత కలిగినదే. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. పంచాయతీ ఎన్నికల్లో కౌంటింగ్ సాధారణంగా వేగంగా పూర్తవుతుంది కాబట్టి సాయంత్రానికే ఫలితాలు వెలువడతాయి. గ్రామాల్లోని ప్రజలు, అభ్యర్థులు, సంఘాలు సాయంత్రం నుంచే పెద్ద ఎత్తున ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తారు. ఎన్నికల రోజున గ్రామాల్లో ఉత్సవ వాతావరణం నెలకొనడం సహజం. ఎవరు గెలిచినా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలన్న భావన గ్రామాల్లో కలగడం ప్రజాస్వామ్యానికి మంచిదే.



# పంచాయితీ ఎన్నికలకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**ఆదిలాబాద్** గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యా ప్తంగా మొదటి విడతలో భా గంగా 6 మండలాలలో ఎన్నిక లు జరగనుండగా అందులో 39 క్లస్టర్లు, 34 రూట్ లతో, 166 గ్రామాల లో 225 పోలిం గ్ లొకేషన్ లో ఎన్నికలు జరగ నున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట మైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపా రు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 38 గ్రామాల లో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవ గాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. బుధ వారం నుండి పోలింగ్ స్టేషన్ లపరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉం టుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్ల కు దారి తీయకుండా ప్రశాంతం గా ఓటు హక్కును వినియోగిం చుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటు వంటి వారిని, ఎన్నికలను గొడ వలు సృష్టించే వారిని 598 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేప థ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాల ను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎ సి టిపిసి సిబ్బంది పాల్గొంటున్న ట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(40 మొదటి విడత) క్రిటికల్ పో లింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31(10 మొదటి విడత) షాడో ఏరియాలలో ప్ర త్యేకంగా కమ్యూనికేషన్ వ్యవ స్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్లలో, రూట్ మొబై ల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎ న్నికల ప్రక్రియను ప్రశాంత వా తావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎ స్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హోం గార్డ్స్, రిజర్వు సిబ్బంది, సా యుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. దప్రచారాలు ముగిసి న సందర్భంలో బయట వ్యక్తు లు గ్రామాలలో ఉండరాదు. ఎ లాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసుల కు తెలియజేయాలని, గొడవల కు, అల్లర్లకు పాల్పడకూడదు. ఎట్టి పరిస్థి తుల్లోనూ అవాంఛనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠి నమైన చర్యలతో విధులను ని ర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాం టి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహా యాన్ని సంప్రదించవచ్చు అదే విధంగా డబ్బు, మద్యం, బ హుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమా చారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుం టారని తెలిపారు.

# అభివృద్ధి కావాలంటే ఆశీర్వదించండి

- నిజాయితీగా పని చేస్తా పేద ప్రజలకు అండగా ఉంటా
- గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి సమస్యలన్నీ పరిష్కరిస్తా
- ఉంగరం గుర్తుకే ఓటు వేయండి నన్ను గెలిపించండి బీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గుజ్జుల లావణ్య శంకర్



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** అంబట్ పల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గుజ్జుల లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చాలా వెనుకబడి ఉందని, యువత చదువుకున్న విద్యార్థులు ఆలోచించాలని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని అన్నారు. చదువుకున్న యువతకు శిక్షణ కార్యక్రమాలు, అంగన్వాడి సెంటర్, గ్రామంలోని బీసీ కాలనీని అభివృద్ధి చేయడం, గ్రామ కమిటీ ని ఎన్నుకొని ఆ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయడం. పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేయడం, గ్రామాభివృద్ధి లక్ష్యంగా తగు నిర్ణయాలు తీసుకొని, గ్రామం కోసం కృషి చేయడం లాంటి పనులు చేస్తానని తెలిపారు. నన్ను సర్పంచ్ అభ్యర్థి గెలిపిస్తే గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గుజ్జుల లావణ్య అన్నారు.

# చేనేత స్థితిగతులపై ఆదర్శ విద్యార్థుల అధ్యాయనం

- చేనేత వస్త్ర సముదాయాలను సందర్శించిన చౌటుప్పల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు






**చౌటుప్పల్.డిసెంబర్ 10. క్రైమ్ మిర్రర్:** చేనేత రంగంలో నెలకొన్న సమస్యలు, చేనేత కార్మికుల స్థితిగతులు, చేనేత వస్త్రాల తయారీ వంటి వాటిని అధ్యయనం చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థుల బృందం బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లో పర్యటించింది. పోచంపల్లి లో చేనేత పరిశ్రమలను సందర్శించి, అక్కడి చేనేత కార్మికుల గృహాలను, మగ్గాలను పరిశీలించి విద్యార్థులు చేనేత స్థితిగతులపై అధ్యయనం చేశారు. చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు ఏ విధంగా పని కల్పిస్తున్నారో అక్కడి సంఘ నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికుల గృహాలను సందర్శించి కార్మికుల మగ్గంపై వస్త్ర తయారీతో పాటు చేనేత వస్త్ర తయారీ ప్రక్రియలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్ర సముదాయాలను సందర్శిస్తూ పరిశ్రమలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. చేనేత కార్మికుల జీవనస్థితిగతులపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఒకేషనల్ ట్రైనర్ బాలరాజు మాట్లాడుతూ... విద్యార్థులు చేనేత పరిశ్రమలను సందర్శించడం ద్వారా నేత కార్మికుల జీవన విధానం, చేనేత వస్త్రాల తయారీ ప్రక్రియ, చేనేత మగ్గాల పనితీరును ప్రత్యక్షంగా చూసి తెలుసుకుంటారన్నారు. విద్యార్థులు మగ్గాలపై వస్త్రాలు వేయడం డిజైన్ చేయడం వంటి ప్రక్రియలను దగ్గరగా చూసి అనుభూతి పొందుతారని తెలిపారు. చేనేత పరిశ్రమలో ఎదురయ్యే సమస్యలు, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన పెంచుకుంటారని, చేనేత కళకు చేయూతనివ్వాలని స్ఫూర్తి పొందుతారని తెలిపారు. ముఖ్యంగా పోచంపల్లి వంటి చేనేత కేంద్రాలను సందర్శించి నేతన్నల కష్టసుఖాలను అర్థం చేసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి ప్రభాకర్, బి వెంకట్ రమణ,పి స్వప్న,బి సంధ్య, ఏ ప్రకాష్, పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. మెహిదీ పట్నం ఇండస్ట్రీ ఏరియాలో "ఏపీ ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్" లో సంతోష్ కుమార్, మత్తు అనే ఇద్దరు కార్మికులు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి పని చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూన్న సందర్భంగా ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం జనవరి నెల రావలసిన వేతనం ఇద్దరికీ కలిపి 60000/-రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ ఓనర్ ఎండి. పాండే నీ ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెంది తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే



స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మెహదీపట్నం లో ఉండే ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. పాండే తో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం, 60000/- వేల రూపాయలు ఇప్పించారు. ఫ్యాబ్రికేషన్ కార్మికులు సంతోష్ కుమార్, మత్తు, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.





## పర్వేద వార్డు వార్డ్ మెంబర్ ను సన్మానించిన శంకర్ పల్లి మున్సిపల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసెట్టి చంద్రమోహన్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలో రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు మెంబర్ రవి నీ ఘనంగా సన్మానించారు . పర్వేద రవి ముందు ఎలక్షన్ లో ఐదు సంవత్సరాలు ఎనిమిదవ వార్డ్ నెంబర్ గా ప్రజలకు సేవలు అందించాడు. 2025లో ఆ ప్రజల సేవలను గుర్తించి రెండవసారి పరవేద సర్పంచ్ సురేందర్ గౌడ్ అవకాశం ఇచ్చి రవి సేవలను గుర్తించి మరొకసారి వార్డు నెంబర్ గా పోటీ చేయమని చెప్పాడు ఈసారి రవి సేవలను గుర్తించి ఇనాన్ మస్క ఏకగ్రీవంగా రవిని ఎన్నుకున్నారు. శంకర్పల్లి మున్సిపల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ, రవి ఇలాంటి పదవులు మరెన్నో అనుభవించాలని ప్రజలకు ఇంకా సేవ చేయాలని ఒక సేవకుడిగా పని చేసి మరెన్నో పదవులు పొందాలని మాట్లాడారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీ స్నేహ మోడల్ స్కూల్ లో క్రిస్మస్ మాసం సందర్భంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, మురళి మోహన్, పోశెట్టిగౌడ్, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఉంగరం గుర్తు పై ఓటు... గ్రామం అభివృద్ధికి బాట

- ప్రజల మాటే శాసనం... ప్రజల మాట శిరసా వహిస్తా..!
- ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో లక్ష్మీదేవిగూడెం ను అభివృద్ధి చేస్తాను
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భరత్

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలికట్టి భరత్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు 14 వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ గ్రామపంచాయతీకి సేవా కార్యక్రమలు చేసినట్లు తెలిపారు. లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ గా తనను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాలు త్రాగునీరు పారిశుద్ధం డ్రైనేజీ, కుక్కల బెడద కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో వీధి దీపాలు, తాగునీరు పారిశుద్ధం డ్రైనేజీ తదితర సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. అలాగే రైతులు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు డొంక రోడ్లు మెరుగుపరుస్తానని తెలిపారు. కొన్ని శతాబ్దాలుగా నోచుకోని లక్ష్మీదేవి గూడెం గ్రామం నుంచి చలిచీమలం పాలెం వెళ్లే దారి సీసీ రోడ్డు వేయిస్తానని తెలిపారు. లక్ష్మీదేవి గూడెం గ్రామ పంచాయితీ ప్రజలందరూ నిండు మనసుతో తనను ఆశీర్వదించి.. ఈనెల 14వ తేదీన జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచిగా గెలిపించి ప్రజాసేవ చేసే అవకాశం ఇవ్వాలని ఎలికట్టి భరత్ అన్నారు





## మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత

- నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ

**కూకట్ పల్లి, డిసెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా కమటం శ్రీలత నియామకమైంది. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ హబ్సిగూడలోని కార్యాలయంలో కమటం శ్రీలతకు నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన కమటం శ్రీలత మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు తనవంతు కృషి చేస్తూ మహిళల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో, ఆర్థికంగా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ నూతన కార్యవర్గంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా భూమ గారి శివరంజని, మేడ్చల్ జిల్లా సెక్రటరీగా కొట్టే అరుణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా గాజుపాటి అండాలు, శేరిలింగంపల్లి కన్వీనర్ గా శీలం మమత, డివిజన్ అధ్యక్షురాలుగా తెలు సునీత లు నియామకమయ్యారు. మా అందరికీ ఈ పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర మున్నూరుకాపు మహిళా అధ్యక్షురాలు బండి పద్మ కి ధన్యవాదములు తెలిపారు.

## ప్రజలకు సేవ చేయాలన్నదే సంకల్పం: రత్నకుమారి



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలతో, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ఎన్నికల బరిలో నిలిచిన తనను అధిక మెజార్టీతో గెలిపించాలని బాటసింగారం కొత్తగూడెం 10వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గద్దె రత్నకుమారి కోరారు. రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ సమస్య వచ్చినా ఆర్థికంగా చేయూతనందిస్తున్నానని, గ్రామంలో ఎలాంటి సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు రత్నకుమారి. స్వతంత్ర భావాలున్న తాను చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలు అనుభవించానని తెలిపారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలిగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకోసం ఎంతో కృషి చేశానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం వెనుక తనపాత్ర ఉందన్నారు రత్నకుమారి. ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ప్రత్యక్ష ఎన్నికల్లో దిగుతున్నానని, ప్రజలు తనను ఆదరించాలని రత్నకుమారి కోరారు.

## ఆమనగల్లు గ్రామంలో వల్లంపట్ల వెంకన్న వాలీబాల్ పైనే అందరి చూపు

- ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి వల్లంపట్ల వెంకన్న గెలుపు తథ్యం అంటున్న ప్రజలు

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామపంచాయతీ స్వతంత్ర (ఇండిపెండెంట్) సర్పంచి అభ్యర్థి వల్లంపట్ల వెంకన్న వైపే ఓటర్ల అందరి చూపు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇంటింటికి ఆయనే స్వయంగా తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ చాలా చురుగ్గా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి పర్సనల్‌గా మాట్లాడి వారికి తాను గెలిస్తే ఏమి చేస్తానో తెలిపారు. తనకు సర్పంచిగా అవకాశం కలిపించాలని అభ్యర్థించారు. దీనికి తోడు రాజకీయంలో అపార అనుభవం ఉండటంవల్ల వల్లంపట్ల వెంకన్నకు ఎంతగానో కలిసి వచ్చే అంశంగా మారింది. తన గెలుపే లక్ష్యంగా చాలా సీరియస్ గా ముందుకు సాగుతున్నారని తెలుస్తోంది. వల్లంపట్ల వెంకన్న గెలుపుతో తానేంటో ప్రత్యర్థులకు అర్థమయ్యేలా చేసి... పై చేయి సాధించాలనే కసితో ఉన్నట్లుగా సమాచారం. బుధవారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. గతంలో ఒక సారి సర్పంచిగా ఓడిపోయిన సింపతి కూడా ఈ ఎన్నికలో వెంకన్నకు కలిసి వచ్చే అంశంగా ఉంది.






## సర్పంచిగా ధ్రువ పత్రం అందుకున్న గంజి వనజ కృష్ణ

- గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...
- ఎల్లం బావి గ్రామ నూతన సర్పంచ్ గంజి వనజ కృష్ణ



**చౌటుప్పల్,డిసెంబర్ 10,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల్ పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చౌటుప్పల్ మండలం ఎల్లం బావి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంజి వనజ కృష్ణ కు బుధవారం ఎన్నికైన ధ్రువపత్రాలను ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిజర్ బాబు అందజేశారు. ఎల్లం బావి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంజి వనజా కృష్ణ ను పలువురు నాయకులు సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచి గంజి వనజా కృష్ణ మాట్లాడుతూ... తమ నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల, మున్సిపల్, గ్రామ నాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లం బావి గ్రామాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పెద్దగోని రమేష్,బొబ్బిళ్ళ మురళి, కంది భూపాల్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్,గోశిక వినయ్, బడుగు శ్రీనివాస్, గోశిక రవి, కాంసెట్టి చంద్రశేఖర్, ఎల్లం బావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కారు పార్టీని వదలి హస్తం పార్టీలోకి భారీ చేరికలు

- ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన 35కుటుంబ సభ్యులు
- కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన.... ఎమ్మెల్యే బిఎల్ఆర్
- ప్రజలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా కృషి చేస్తా బొమ్మకంటి కల్పన
- రింగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరు బొమ్మకంటి కల్పన



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆకర్షతులై ప్రజాపాలన కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచ్ అభ్యర్థి బొమ్మకంటి కల్పన కిరణ్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో 35 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అందులో పందిరి జానయ్య, కవిరాజ్, పందిరి వెంకటయ్య, నాగేష్, నారాయణ, లింగస్వామి, దాసు, నాగరాజు, అంజయ్య, లింగస్వామి, రవి, మహేష్, వెంకటయ్య, నాగరాజు, నాగయ్య, క్రాంతి, శ్రీకాంత్, ప్రశాంత్, రమేష్, వెంకన్న, బోర్రయ, బొమ్మకంటి నరసయ్య, శ్రీను, గాదె మధుసూదన్ రెడ్డి, గురువయ్య, గణేశు, సతీష్, లక్ష్మయ్య, రాజు, గ్రామంలో 80మంది కి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోపే ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అందుకే ప్రతి పేదవాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, ఫ్రి బస్సు, అందించింది అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, ఇలా అనేక సంక్షేమాలు తీసుకొచ్చింది అని అన్నారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మకంటి కల్పనను భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారుతి మిన్నారెడ్డి, కాతోజు సతీష్ చారి, సురేందర్, రెడ్డిపాక వంశీ, వడ్డే శ్రీనివాస్ రెడ్డి, పాక వెంకటయ్య, పెరుమల మోహన్, పెరమళ్ళ రాంబాబు, సైదులు, సతీష్, వెంకన్న, కొమ్ము ప్రవీను జానయ్య, నాగాచారి, తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్లో, మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ ప్యానెల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి,బర్ల దేవిడ్,కళాశాల ప్రిన్సిపల్ రహీమున్నీసా బేగం, బత్తుల గణేష్,కానుగంటి శ్రీశైలం,అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిగా ధ్రువపత్రం అందుకున్న రిక్కల మహేందర్ రెడ్డి

- గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా...
- ఎల్లగిరి గ్రామ నూతన సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డి

**చౌటుప్పల్.డిసెంబర్ 10.క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల్ పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రిక్కల మహేందర్ రెడ్డి కి బుధవారం ఎన్నికైన ధ్రువపత్రాలను ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిజర్ బాబు అందజేశారు. ఎల్లగిరి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రిక్కల మహేందర్ రెడ్డిని పలువురు నాయకులు సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచి రిక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... తమ నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల, మున్సిపల్, గ్రామ నాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లగిరి గ్రామాభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషిచేసి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, పెద్దగోని రమేష్,బొబ్బిళ్ళ మురళి, కంది భూపాల్ రెడ్డి, సందగళ్ళ సతీష్ గౌడ్,గోశిక వినయ్, బడుగు శ్రీనివాస్, గోశిక రవి, కాంశెట్టి చంద్రశేఖర్, ఎల్లగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఉద్యోగుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ కు వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్.డిసెంబర్ 10. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ సెక్షన్ విద్యుత్ సంస్థలో పని చేయుచున్న లైన్ ఇన్స్పెక్టర్ బాణాల వెంకటయ్య, ఏ.ఎల్.ఎం సి హెచ్ బాల నర్సింహ, ఆర్టిజన్ జెల్లా విష్ణు లు విధి నిర్వహణలో భాగంగా బుధవారం చౌటుప్పల్ మండలం, మసీదు గూడెం గ్రామంలో బకాయి పడ్డ విద్యుత్ బిల్లులను వసూలు చేస్తున్న క్రమంలో సామ సత్తిరెడ్డి అనే రైతు విద్యుత్ బకాయి చెల్లించిన పక్షంలో వారికి చెందిన విద్యుత్ కనెక్షన్ ను తొలగిస్తున్న సందర్భంలో ఆ రైతు ఆవేశంతో విద్యుత్ సిబ్బంది వెంకటయ్య, బాల నరసింహ, విష్ణు లపై అకారణంగా దుర్భాషలాడి భౌతిక దాడికి పాల్పడడం జరిగిందని రైతు జరిపిన దాడిలో విద్యుత్తు సిబ్బంది గాయపడినారని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ సిబ్బందిపై దాడి జరిపిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ కు వినతి పత్రాన్ని జేపీసీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జేపీసీ నాయకులు సోమేశ్వర్ రెడ్డి, భూషణ్,శ్రీనివాస్, సూర్యనారాయణ,అక్బర్, షకీల్ బేగ్, కల్లూరి శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీ రామ్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బాబ్ జాన్,గణేష్,శ్యామ్, నవీన్ పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల మాటే శాసనం, ప్రజల మాట శిరసా వహిస్తా

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి
- కొయ్యలగూడెం సర్పంచ్ అభ్యర్థి కరిమికొండ స్వప్న అశోక్




**కొయ్యలగూడెం డిసెంబర్ 10, క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరిమికొండ స్వప్న అశోక్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఈరోజు కొయ్యలగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరిమికొండ స్వప్న అశోక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కొయ్యలగూడెం గ్రామ ప్రజల మాటే నాకు శాసనం అని, వారి మాటను శిరసా వహిస్తానని అన్నారు. ఈనెల 17న జరిగే ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కొయ్యలగూడెం గ్రామ పంచాయితీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో వీధి దీపాలు, త్రాగునీరు, పారిశుద్ధం డ్రైనేజ్, కుక్కల బెడద, కోతుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. మన గ్రామంలో మునుపు ఎన్నడూ లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకువచ్చి చూపిస్తానని, ప్రతి కాలనీలో సి.సి రోడ్లు వేయిస్తాను అని అన్నారు. కొయ్యలగూడెం గ్రామ ప్రజలు నిండు మనసుతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించి నాకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని స్వప్న అశోక్ కోరారు.







## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలను అన్నిరంగాలలో సమగ్రాభివృద్ధి పర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిఅన్నారు.బుధవారం పంచాయతీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం, సుంకిశాల,పులిగిల్ల, మొగిలిపాక,గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి మాట్లాడుతూ గ్రామాలలోని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల,సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సాగు నీటి కాల్వల అభివృద్ధి, గ్రామాలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్పంచ్ అభ్యర్థులను దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ ఉప్పలమ్మ గుడి దగ్గర 10 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులను కాలనీవాసులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభాకర్, భాస్కర్, రామచందర్, ధనరాజ్, రామ్మోహన్,బ్రహ్మ చారి, సుశీల,రోజా రమణి, ప్రమీల, కల్పన, శ్యామ్, కృష్ణ, విజయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# లింగంపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త హత్య

### ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఘర్షణలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య హత్యకు గురయ్యారు. ఏఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లిలో మంగళవారం రాత్రి జువ్వాడ వెంకటేశ్వర్ రావు ఇంటి సమీపంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబందించి మృతుడు ఉప్పుల మల్లయ్య(55) కోడలు శైలజ 4వ వార్డు మెంటర్ గా పోటీ చేయగా ప్రత్యర్థిగా పోటీ చేసిన ఆకుల రజిత వర్గానికి చెందిన ఉప్పుల సతీష్ , కొరవి గంగయ్య, వీరబోయినసతీష్, ఉప్పుల గంగయ్య, ఉప్పుల ఎలమంచి, వీరబోయిన లింగయ్య, కారింగుల రవీందర్,దేశసంగు అవిలయ్యలు పాత రాజకీయ వ్యక్తిగత గొడవలు మనసులో పెట్టుకొని గొడవపడి పరస్పరం కర్రలు, రాళ్ళతో కొట్టుకోగా ఉప్పుల మల్లయ్య తలకు తీవ్రంగా గాయపడ్డాడు.



బంధువులు వెంటనే సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిశీలించి చనిపోయినాడు అని తెలిపినారు. హత్య కేసు ఛేదించి సమర్థవంతంగా పని చేసిన సూర్యాపేట డిఎస్పీ ప్రసన్నకుమార్, తుంగతుర్తి సిఐ ఎ. నరసింహా రావు, నూతనకల్ ఎస్సై ఆర్. నాగరాజు పోలీసు స్టేషన్ సిబ్బందిని అభినందించారు.

# 57వ డివిజన్ ను రెండు డివిజన్లు గా విభజించాలి : రామిడి రామిరెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మూడు డివిజన్లు కాకుండా నాలుగు డివిజన్లుగా విభజించాలంటూ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్ర రూపంలో కోరడం జరిపారు. బడంగ్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 32 డివిజన్లను జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ, ప్రస్తుత డివిజన్ల కేటాయింపు ప్రజలు, ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా జరిగిందని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన 57వ డివిజన్ నాదర్గుల్లో 65,000 ఓటర్లు, 61వ డివిజన్ బడంగ్పేట్ లో 40,000 ఓటర్లు, 62వ డివిజన్ బాలాపూర్ లో 30,000 ఓటర్లు ఉన్నారని, 65,000 వేల ఓటర్లున్న నాదర్గుల్ డివిజన్ను ఒక్క డివిజన్గా చేయడం అన్యాయం అవుతుందని, ఏ నిష్పత్తి ప్రకారంగా విభజించారో అర్థం కాని ప్రశ్నగా మారిందని, 57వ డివిజన్ను రెండు భాగాలుగా విభజించి సమాన్యాయం చేయాలని ఈ మేరకు తమ వినతిపత్రాన్ని



మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, సూర్యగంటి అర్జున్, వంగేటి లక్ష్మారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, భీమిడి జంగారెడ్డి, గుండు రఘునందన్ చారి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, ముత్యం రెడ్డి, సత్తిరెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, సాంబశివ కుమార్ గౌడ్, మున్నా, అరవింద్ గౌడ్, పాండు, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలలో ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో బాగంగా ఆయన బుధవారం మండలంలోని సంగెం, వర్కట్ పల్లి,గొల్నేపల్లి జాలుకాల్వ,నాగారం, వలిగొండ,అక్కంపెల్లి, నాతాళ్ళగూడెం, మాందాపురం, ఎదుల్లగూడెం గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినా అమలు కానీ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి సక్రమంగా నెరవేర్చలేదని అన్నారు.ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీ వారికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులను అదిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి,పల్సాం రమేష్,కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధికి నూతన ఆశయం పల్లె మాధవి-నారాయణ గెలుపుకు టూత్‌పేస్ట్ గుర్తుపై అత్యధిక మెజారిటీ

**ఆశతో కాదు,ఆశయంతోనే సర్పంచ్ అభ్యర్థిగా పల్లె మాధవి-నారాయణ**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.బ్యూరో, డిసెంబర్ 10:** పెద్దపల్లి జిల్లా,పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన పల్లె మాధవి-నారాయణ గ్రామ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు.కేవలం పదవిపై ఆశతో కాకుండా,గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే పటిష్టమైన ఆశయంతో తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన బలంగా చెబుతున్నారు.ఆయనకు కేటాయించిన టూత్‌పేస్ట్ గుర్తు ఇప్పుడిక్కడ చర్చనీయాంశంగా మారింది.గ్రామ అభివృద్ధికి సంబంధించి తమ ప్రణాళికలను వివరిస్తూ,పల్లె మాధవి-నారాయణ ఒక ముఖ్యమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు."ప్రతి అడుగు ప్రజల కోసం,ప్రతి మాట మార్పు కోసం." తమ పాలనలో ప్రతి నిర్ణయం,ప్రతి చర్య గ్రామ ప్రజల సంక్షేమాన్ని,మెరుగైన జీవనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉంటుందని ఆయన హామీ ఇస్తున్నారు.టూత్‌పేస్ట్ గుర్తుకు మద్దతు కోరుతూ.ఈ ఎన్నికల్లో తమకు అత్యధిక మెజారిటీని అందించి,టూత్‌పేస్ట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని పల్లె మాధవి-నారాయణ గ్రామస్తులను అభ్యర్థిస్తున్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్యం మెరుగుదల,తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు."ఈ ఎన్నికలు కేవలం ఒక వ్యక్తిని ఎన్నుకోవడానికి కాదు,మన గ్రామం యొక్క భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి.మార్పును కోరుకునే ప్రతి ఒక్కరూ టూత్‌పేస్ట్ గుర్తుకే మన ఓటు వేసి, నా గెలుపును పెంచికల్ పేట్ గ్రామ విజయం చేయాలని కోరుకుంటున్నాను," అని ఆయన ఉద్ఘాటించారు.పల్లె మాధవి-నారాయణ ఆశయం ఆధారిత ప్రచారం గ్రామ ప్రజలలో ఒక నూతన ఉత్తేజాన్ని నింపుతోంది,ఈ ఎన్నికల్లో టూత్‌పేస్ట్ గుర్తుకే అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన వర్గం గట్టి నమ్మకంతో ఉంది.



**గెలిచిన రోజు నుండి మీ ఐదేళ్ల భవిష్యత్ నా బాధ్యత**

1. సింగరేణి సిఎస్ఆర్ నిధుల నుండి చెక్ డ్యాంలు (2), సి.సి. రోడ్లు మరియు సి. సి.డ్రైన్స్ ఆర్ జి-%××% జి.యం. కార్యాలయంలో సంక్షన్ చేపించి కార్పోరేట్ కార్యాలయానికి అప్రూవల్కి పంపించడమైనది.
2. పెంచికల్పేట్ నుండి ఎల్కలపల్లికి వెళే రోడ్డు మరియు అంబేద్కర్ సెంటర్ నుండి తెలుగు తల్లి విగ్రహం వరకు మరియు సమ్మక్క,సారలమ్మ గద్దెల వరకు మెయిన్ రోడ్డు గురించి కృషి చేస్తా.
3. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్వహణకై ఏర్పాటుకి కృషి చేస్తా.
4. క్రీడా ప్రాంగణము యందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తా.
5. సర్కార్ బావి ఖాళీ స్థలంలో ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటు.
6. మహిళ స్వశక్తి సంఘం సభ్యులకై భవణం నిర్మాణం.
7. గ్రామ ప్రజల ఆరోగ్య దృశ్య సింగరేణి మరియు ఎన్ టి పి సి సంస్థ నుండి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తాను.
8. 81 సర్వే నెం. లోని ఖాళీ స్థలాన్ని %×% కె.పి మరియు క్రికెట్ గ్రౌండ్ చేయుటకై కృషి చేస్తాను.
9. గ్రామ యువతీ, యువకుల ఉపాధి కల్పనకై మరియు ఉన్నత చదువుల విషయమై కృషి చేస్తాను.
10. పై వాటితో పాటు ప్రచార సమయంలో నా దృష్టికి వచ్చిన గ్రామంలోని ప్రతి సమస్యలను పరిష్కరించే దిశగా మీ ముందుకు వచ్చినందుకై ఆశీర్వదించి భారీ మెజారిటితో నన్ను గెలిపించగలరని పల్లె మాధవి- నారాయణ.

# హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థుల భద్రతపై పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**విద్యార్థుల రాకపోకలను తల్లిదండ్రులకు తెలపండి**

**సింగనమల ఎస్సై విజయ్ కుమార్**

**అనంతపురం, డిసెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** అనంతపురం సింగనమల మండలం లోలూరు పరిధిలో జాతీయ రహదారి వద్ద ఉన్న ప్రముఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అయిన 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' లో బుధవారం బోధనేతర సిబ్బందికి సింగనమల సిఐ కౌలుట్లయ్య ఆదేశాలతో ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు హాస్టల్ కు వచ్చేటప్పుడు మరియు హాస్టల్ నుంచి వెళ్లేటప్పుడు కచ్చితంగా తల్లిదండ్రులకు తెలియపరచి పంపించాలని ఈ సందర్భంగా బోధ నేతర సిబ్బందికి, హాస్టల్ సిబ్బందికి, రిసెప్షనిస్టులకు, వార్డెన్ కు, పాఠశాల యాజమాన్యానికి ఎస్.ఐ విజయ్ కుమార్ సూచించారు. విద్యార్థులు ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతారని, విద్యార్థుల సమస్యలను పాఠశాల సిబ్బంది, యాజమాన్యం తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో జి.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.వో ప్రతాప్ రెడ్డి, ఏ.జీ.ఎం శంకర్ నారాయణ, పాఠశాల బోధినేతర సిబ్బంది, రిసెప్షనిస్టులు, కేర్ టేకర్లు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం భద్రతా సిబ్బందికి (సెక్యూరిటీ) కూడా ఇదే విషయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



# బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదాన త్యాగాన్ని కించపరిచిన పలు యూట్యూబ్ చానళ్లు

**చానల్ల యజమానుల పైన కేసులు పెట్టిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కోట్ల వాసుదేవ్**

**ఎల్బీనగర్ డిసెంబర్ 10, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బీసీ బిడ్డ సాయి ఈశ్వరాచారి ఆత్మ బలిదాన త్యాగాన్ని కించపరిచిన పలు యూట్యూబ్ చానళ్ల యజమానుల పైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్ , తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమగొని మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆలే వీరభద్రం, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు అంజన్ కుమార్ యాదవ్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్లు ఎల్బీనగర్,వనస్థలిపురం, హయత్నగర్,నాగోల్,సరూర్నగర్,మీర్పేట్ పోలీస్ స్టేషన్లలో వారి వారి చానళ్లు పైన ఫిర్యాదు చేశారు.

# ఫుట్ బాల్ గుర్తుకు... ఓటు వేసి

**మడికొండ శ్రీనివాసరావును ఆశీర్వదించి కడవేర్గు గ్రామాన్ని అభివృద్ధి బాటలు వేద్దాం**

**ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్**

**సిద్దిపేట, డిసెంబర్ 10(క్రైమ్ మిర్రర్):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడికొండ శ్రీనివాసరావును (ఫుట్ బాల్ గుర్తు) అత్యధిక మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని గ్రామ ప్రజలను గోపి రజక కోరారు. బుధవారం ప్రచారంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నే ఉపేందర్ పాల్గొని కడవేర్గు గ్రామ ప్రజలను ఉద్దేశించి గోపి రజక ప్రసంగిస్తూ మడికొండ శ్రీనివాసరావు గెలిస్తే గ్రామ ప్రజల భాగస్వామ్యంతో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు , దుర్గాదేవి దేవాలయంను మొదటి 6 నెలల్లో పూర్తి చేసి పండుగ నిర్వాహణ,గ్రామ మౌలిక సదుపాయాలు,వ్యవసాయం, సాగునీరు , వాటర్ ప్లాంట్ ఏర్పాటు, హెల్త్ క్యాంపులు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు,విద్యా,ఉపాధి అవకాశాలకు కృషి చేస్తారని వారన్నారు. ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఇస్తానని, అర్హులైన వారికి పింఛన్లు,తెల్ల రేషన్ కార్డులు ఏర్పాటు చేస్తానని,యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేసి క్రీడల్లో పాల్గొనేలా యువతులను ప్రోత్సాహించేలా పాటుపడతారని వారన్నారు.



# క్రిస్మస్ శోభ: బాలానగర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విద్యార్థులు చేసిన నృత్యాలను చూపర్నలను ఆకట్టుకున్నాయి**



**బాలానగర్, డిసెంబర్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. క్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యురాలు సిస్టర్ మీనా, సునీత, సుకీర్తి ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్త్రీల ఉద్యమం వ్యవస్థాపకురాలు, వాక్యోపదేశకురాలు డా. ధెరెసా పాల్ ముఖ్య అతిథిగా హాజరై, క్రిస్మస్ స్ఫూర్తిని, ఏసుక్రీస్తు ప్రేమ సందేశాన్ని వివరిస్తూ అమూల్యమైన సందేశాన్ని అందించారు.

**చిన్నారుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ:**

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో చిన్నారులు ధరించిన ప్రత్యేక వేషధారణలు, ఆపై వారు క్రిస్మస్ ప్రత్యేక గీతాలకు చేసిన నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జన్మదినానికి గుర్తుగా కేక్ కట్ చేసి ఉమెన్స్ క్రిస్టియన్ సెల్ సభ్యులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బాలానగర్ డివిజన్‌లోని క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు విజయ్ బాబు, వైజి. కిషోర్, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

**మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.బ్యూరో, డిసెంబర్ 10:** పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే మంథని,ముత్తారం, రామగిరి,కమానపూర్, కాల్వ శ్రీరాంపూర్,మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని,ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులుగా గుడిద శ్రీనివాస్ గౌడ్ నియామకం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** గోపా కార్యవర్గ సమావేశంలో గుడిద శ్రీనివాస్ గౌడ్ ను గౌడ్ అఫీషియల్స్ %డ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులుగా నియమస్తూ నియమక పత్రాన్ని గౌడ్ అఫీషియల్స్ %డ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డా బండి సాయన్న గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కోశాధికారి ఎం.రఘునాథ్ గౌడ్ లు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ గోపా ఖమ్మం జిల్లాలొ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అయిదు సంవత్సరాలు ఖమ్మం జిల్లా గోపా ప్రధాన కార్యదర్శిగా మరియు ఖమ్మం జిల్లా గోపా అధ్యక్షులుగా పది సంవత్సరాలు పనిచేసారని తద్వారా ఖమ్మం ఉమ్మడి జిల్లా లో గోపా బలపడిందని ఇంతె కాకుండా దాదాపు 25 సంవత్సరాల నుండి గోపా కార్యక్రమాలలొ చురుకుగా పాల్గొన్నారని కొనియాడారు . తెలంగాణ రాష్ట్ర గోపా ఎక్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ప్రత్యేక ప్రస్తావన తీసుకుని వచ్చి శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ పదోన్నతికి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్ , శ్రీ గుడిద శ్రీనివాస్ గౌడ్ అనుభవాలను గోపాకు రాష్ట్ర స్తాయిలో ఉపయోగించుకోనే ప్రయత్నాన్ని సమావేశంలో బలపర్చడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపా కోశాధికారి శ్రీ మొగిలి రఘునాథ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సాయి వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ హనుమాన్ జంక్షన్ యూత్ ఆధ్వర్యంలో పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ కి ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మండలం పర్వేద గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సర్పంచ్ సురేందర్ గౌడ్ కి మరియు ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డికి శ్రీ హనుమాన్ జంక్షన్ యూత్ ఆధ్వర్యంలో , మరియు శబరిమల యాత్రకు వెళ్లినా స్వాములు తిరిగి వచ్చి సర్పంచ్ కి మరియు వార్డ్ మెంబర్స్ కి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాపైన ఉన్న నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మీకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ జంక్షన్ యూత్ సభ్యులు, వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లోడే రవి (రఘు)

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్10(క్రైమ్ మిర్రర్):** జనగాం గ్రామ పంచాయతీస్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లోడే రవి (రఘు) బుధవారం కార్యకర్తలతో కలిసి ఆరెగూడెం లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు తనపై ఉంటాయని రేపు జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నేను ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. జనగాం గ్రామపంచాయతీ ఓటరు మహాశయుల అందరికీ 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి వారిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకొచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకయ్య, కుట్ల నరసింహ యాదవ్, షేక్ కైసర్,గడ్డం యాదగిరి,గడ్డం మల్లయ్య,తొలుపునూరి బిక్షపతి, బొల్లెపల్లి బిక్షపతి, పొలగోని వెంకటేశం,శ్రీశైలం,రామక్రిష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

